# వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శుక్రవారం 20 జనవరి 2023


## ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ అన్బురాజన్

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 19, ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ గురువారం ప్రొద్దుటూరు ట్రాఫిక్ పోలీసుస్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్‌లోని పలు రికార్డులు, పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై పలు సూచనలు చేశారు. అలాగే రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి ట్రాఫిక్ సీఐ యుగంధర్‌కు పలు సూచనలు చేశారు. జిల్లా స్పీతో పాటు అడిషనల్ ఎస్పీ తుషార్ డూడి, ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేర్ణకుమార్ పాల్గొన్నారు.

**కానిస్టేబుల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు : ఎస్పీ**

కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్ష దృష్ట్యా ప్రొద్దుటూరు పట్టణంలో పోలీసు అధికారులు, రీజనల్ కోఆర్డినేటర్‌లతో సమీక్ష సమావేశం గురువారం జిల్లా ఎస్పీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలకు సంబంధించి ఏర్పాట్లన్నీ పకడ్బందీగా పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ (అడ్మిన్) తుషార్ డూడి, ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేర్ణకుమార్, ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణారావు, ఏఆర్‌డీఎస్పీ రమణయ్య, రీజియన్ కోఆర్డినేటర్లు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## విశ్వకవి యోగివేమన భావితరాలకు ఆదర్శం

### -కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి.జనవరి19 ప్రభాతవార్త



విశ్వకవి యోగివేమన భావితరాలకు ఆదర్శమని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఉదయం విశ్వకవి యోగివేమన జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ గిరీషా పిఎస్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో సత్యనారాయణ, కలెక్టరేట్ ఏవో బాలక్రిష్ణ, ఇరిగేషన్ ఎస్ఇ క్రిష్ణమూర్తి, తహశీల్దార్ శ్రావణి, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, పర్యాటక శాఖ సిబ్బంది యోగివేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# చెరువులను చెరబడుతున్నారు

## ఆక్రమించుకొని తోటలు సాగుచేస్తున్నారు. - దర్జాగా కబ్జా చేసి అమ్ముకుంటున్నారు.





**ఉమ్మడి కడప జిల్లాలో చెరువుల ఆక్రమాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. ఎక్కడ చెరువులు, కుంటలు కనిపించినా ఆక్రమణదారులు వాలిపోతున్నారు. ఎల్లంటి బెరుకు లేకుండా పట్టపగలే భారీ యంత్రాలతో చదును చేస్తున్నారు. రాత్రికి రాత్రే కరెంటు లాగేస్తున్నారు. చుట్టూ కంచె వేసి దర్జాగా రోడ్లు వేసుకొని తోటలను సాగుచేస్తున్నారు. ఎవ్వరైనా ప్రశ్నింస్తే బయపెడుతున్నారు. అధికారులు కూడా అన్యాక్రాంతం అవుతున్నా చెరువులు, కుంటలను కాపాడుకోలేక చేతులెత్తుస్తున్నారు. ఆక్రమణకు గురవుతున్న చెరువులు, కుంటలు, వంకలపై వార్త ప్రత్యేక కథనం**

కడప, జనవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి :

ఉమ్మడి కడప జిల్లాలలో భూములు విలువ అమాంతంగా పెరిగిపోతోంది. జనాభా పెరగడం భూములు తక్కువగా ఉండడంతో అవసరానికి తగ్గ భూములు లేకపోవడంతో ఆక్రమనదారులు అడ్డంగా చెరువులను చెరబడుతున్నారు. వీరికి చెరువులైనా, కుంటలైనా, వంక లైనా చివరకు కాలువలైనా ఆక్రమించుకోవడం, దర్జాగా అము ్మకోవడం పరిపాటిగా మారింది. ఈ కబ్జాదారులు అడ్డదిడ్డంగా ఆక్రమించి తోటలు సాగుచేసుకుంటున్నా అడిగే దిక్కు లేకుండా పోయింది. జలవనరుల శాఖ, పంచాయతీ శాఖలు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. అడ్డుకున్న దాఖలాలు కనుచూపుమేర కనిపించలేదు. అన్యాక్రాంతమవుతున్న చెరువులు, కుంటలను చూసి ప్రశ్నిస్తే గ్రామస్తులపై కబ్జా దారులు బెదిరిస్తున్నారు. వీరికి అటు నాయకులు, అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని విమర్శలు గుప్పుమంటున్నాయి. ఉమ్మడి కడప జిల్లాలో 234 సాగునీటి చెరువులు, 1542 కుంటలు ఉన్నాయి. వీటి పరిధిలో సుమారు లక్ష ఎకరాలు ఆయకట్టు ఉంది. ఇవి కాకుండా ప్రతి గ్రామ సమీపంలో చిన్న చిన్న నాటి వంకలు, కుంటలు ఉండేవి. పశువులు, మేకలు ఈ కుంటల్లో నీరు తాగి సేద తీరేవి. వర్షా కాలంలో ఎటు చూసినా నిండు గర్భిణీలా నీటితో కళకళలాడుతూ ఉన్న చెరువులు నేడు కనుమరుగుతున్నాయి. జిల్లాలో రాయచోటి, బద్వేలు, పులివెందుల, కడప, రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లో చెరువులు, కుంటలు కనుమరుగై పొలాలుగా మారిపోయాయి. హైవే రోడ్డు, మెయిన్ రోడ్డుతో పాటు పట్టణ సమీపంలో ఉన్న చెరువులు, కుంటలు కనుమరుగైపోయాయి. ప్రభుత్వం కూడా చెరువులపై ప్రత్యేక దృష్టి పెట్టకపోవడంతో కబ్జా రాయుల్లు ఆడిందే ఆట, పాడిందే పాట చందగా వారి ఇష్టానుసారం ఆక్రమించుకోవడం దర్జాగా అమ్ముకోవడం జరుగుతోంది. అధికారులు కూడా వారిచ్చే కరెన్సి కట్టలకు తలవంచి వారికి అన్ని సహాయ సహకారాలు అందిస్తున్నారు. కడప నుంచి కుక్కలదొడ్డి వరకు, కడప నుంచి రాయచోటి వరకు ఎక్కడ కుంటలు, కాలువలు, చెరువులు కనిపించవు. ఇక గ్రామీణ ప్రాంతాలలో చెరువులు పోయి తోటలు దర్శనమిస్తున్నాయి. నాడు రాజులు, దాతల సహాయంతో తొవ్వించిన చెరువులు నేడు కనుమరగు అయిపోయాయి. ఒక పక్క నీటి కొరత వెంటాడుతున్నా అధికారులు మాత్రం నీటి నిల్వ ఉన్న జలవనరులను కబ్జా చేస్తున్నా నేతలు అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. భావి తరాలకు చెరువులు, కుంటలు ఆనవాలు లేకుండా పోవడం భాదాకరం.

## ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిని ప్రజలకు సంతృప్త స్థాయిలో అందించాలి

### -రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా.జవహర్‌రెడ్డి

### -సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలి -జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్





రాయచోటి, జనవరి19 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక కార్యక్రమాల అమలను పటిష్టవంతంగా అమలు చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు సంతృప్తి స్థాయిలో అందించేలా కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా.జవహర్‌రెడ్డి కలెక్టర్‌లను ఆదేశించారు. గురువారం విజయవాడలోని రాష్ట్ర సచివాలయం నుంచి రీ సర్వే, జాతీయ రహదారులకు భూ సేకరణ, స్పందన గ్రీవెన్స్, ఏపిఐఐసి భూముల మ్యుటేషన్స్, వ్యవసాయం ఇతరత్రా అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్‌లతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. మొదటి దశలో రెండు వేల గ్రామాలలో, రెండవ దశలో రెండు వేల గ్రామాలలో రీ సర్వే చేపట్టడం జరిగింది. గ్రౌండ్ ట్రూతింగ్, ల్యాండ్ స్కేపింగ్, డ్రోన్ సర్వే, మ్యుటేషన్స్ తదితర అంశాలలో లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రంలో వివిధ జాతీయ రహదారలుకు కొరకు జరుగుతున్న భూ సేకరణను ఆయా అంశాల వారిగా ప్రక్రియలను వేగవంతం చేసి భూసేకరణ పూర్తి చేయాలన్నారు. రబి 2022-23 ఈ క్రాఫ్ బుకింగ్, పీఎం కిసాన్‌లో లబ్దిదారుల ఈకేవైసి అంశాలపై సమీక్షించారు. 2023ను ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిల్లెట్స్ గా జి-20 సదస్సులో ప్రకటించడం జరిగిందని, ఆ దిశగా రాష్ట్రంలో చిరుధాన్యాలు పండిస్తున్నారని, ప్రతి సంవత్సరం రెండున్నర లక్షల హెక్టార్ల ప్రకారం పది లక్షల హెక్టార్లకు చిరుదాన్యాల సాగును ప్రోత్సహించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వంలో అందిన దరఖాస్తులను పరిష్కరించేలా కలెక్టర్లు దృష్టిసారించాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో సుస్థిర సమగ్రాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు అధికారులందరూ సమన్వయంగా కృషి చేయాలన్నారు. రీ సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. రబి 2022-23 ఈ క్రాఫ్ బుకింగ్, పీఎం కిసాన్‌లో లబ్దిదారుల ఈకేవైసి కార్యక్రమాలను పటిష్టవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అందిన దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌వో సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆభివృద్ధి పనులను పరిశీలించిన టిటిడి జెఈఓ వీరబ్రహ్మం

ఒంటిమిట్ట, జనవరి19, ప్రభాతవార్త:

స్దానిక కోదండరామాలయంలో జరుగుతున్న పలు ఆభివృద్ధిపనులను టిటిడి జెఈఓ వీరబ్రహ్మం పరిశీలించారు. గురువారం ఆయన ఒంటిమిట్టలో జరుగుతున్న పలు ఆబివృద్ధి పనులను ఆయన పరిశీలించి ఆదికారులకు పలు సూచనలు ఇచ్చారు. పనులను వేగవంతం చేయాలని ఆదికారులును ఆదేశించారు. ఆంతకు ముందు గా ఆయన కోదండరామున్ని దర్శించుకున్నరు. ఈ సందర్బంగా ఆలయ ఆర్చకులు ఆయనకు స్వాగతం పలికి ఆల య మర్యాదలు చేశారు. ఆనంతరం కాల్యాణ వేదిక వద్ద జరుగుతున్న ఆభివృద్ధిపనులను పరిశీలించారు. పనులనుత్వరగా పూర్తి చేయాలని ఆదికారులును ఆదేశించారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ ఈఓ నటేష్‌బాబు, విజిఓ మనోహర్, డిఈ చంద్రశేఖర్, ఇన్‌స్పెక్టర్ ధనుంజయుడు, తదితరులు పాల్గోన్నారు.



కల్యాణ వేదికను పరిశీలిస్తున్న జెఈఓ

## కవి వేమన సంఘ సంస్కర్త

### మంత్రి ఆదిమూలపు సురేష్



కడప ఏడురోడ్లు, జనవరి 19, ప్రభాతవార్త:


కడప జిల్లాకు చెందిన పూర్వపు కవులలో ప్రత్యేక స్థానం కలిగిన వాడు శివ కవి వేమన అని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. స్థానిక అర్అండ్‌బీ అతిథి గృహంలో గురువారం కవి వేమన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమన గొప్ప సంఘ సంస్కర్త అన్నారు. లోకానికి విశ్వదాభిరామ వినురవేమను పరిచయం చేసిన మహానుభావుడు వేమన అన్నారు. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసీమాబాబు మాట్లాడుతూ వేమన కడప జిల్లా వాసి అని 1652లో ఓ చిన్నపల్లెలో మధ్య తరగతి కుటుంబంలో జన్మించారన్నారు. ఆయన అసలు పేరు వేమారెడ్డి, కొంవీటిరెడ్డి రాజవంశానికి చెందిన వారన్నారు. గండికోట దుర్గాధిపతులతో ఈయనకు మంచి సంబంధం ఉందన్నారు. వేమన పేరు తెలియని తెలుగు వాడు ఉండరన్నారు. వేమన తన జీవిత చరిత్రను తన పద్యాలలో ఇమిడేవారన్నారు. 1730లో వేమన మరణించినట్లు చరిత్ర చెబుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా వేమన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివవాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉగాది నాటికి గృహ ప్రవేశాలకు సన్నదం కావాలి

### కలెక్టర్లకు రాష్ట్ర ముఖ్య కార్యదర్శి డా॥ జవహర్ రెడ్డి

కడప, జనవరి 19 ప్రభాతవార్త :

జిల్లాలో రీసర్వే పనులు, జాతీయ రహదారులకు భూసేకరణ వేగవంతం తోపాటు.. ఉగాది నాటికి గృహ నిర్మాణాలు పూర్తి చేసి.. గృహప్రవేశాలకు సన్నద్ధం కావాలని కలెక్టర్ విజయ్ రామరాజు అధికారులకు సూచించారు. గురువారం సాయంత్రం రాజధాని నుండి రీసర్వే, ఇంటి స్థలాలు, హౌసింగ్, వ్యవసాయ అనుబంధ శాఖలు, గ్రామ వార్డు సచివాలయం వ్యవస్థ, గడప గడపకు మన ప్రభుత్వం తదితర అంశాలపై.. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి డా.జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీసీ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జేసీ సాయి కాంత్ వర్మ, శిక్షణా కలెక్టర్ రాహుల్ మీనాలు సంబంధిత జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. సిఎస్ వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఆదేశాల మేరకు.. జిల్లాలో చేపడుతున్న భుహక్కు భూరక్ష పథకంలో భాగంగా రీసర్వే ప్రక్రియలో గ్రౌండ్ వ్యాలిడేషన్, డిఎల్ ఆర్ పబ్లిష్ చేయడం, హక్కు పత్రాలు అందజేయడం వంటివి ఫిబ్రవరి నాటికి సకాలంలో పూర్తి చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులు, ఎపిఐఐసి కొరకు భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. స్పందన అర్జీలపై సకాలంలో స్పందించి ఎక్కడా పెండింగ్ లేకుండా అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. రబీ సీజన్ కు సంబంధించి వరి పంటకు ఈ- క్రాపింగ్ పూర్తి చేయాలని, వరి ధాన్యం కొనుగోలుకు పౌర సరఫరాల శాఖ సన్నద్ధం కావాలని సూచించారు. సూపర్ చెక్ ఆన్ లైన్ లో అందుబాటులోకి వచ్చిందని తాసిల్దార్లు, ఆర్డీవో లు, అగ్రికల్చర్ అధికారులు తనిఖీ చేయాలని ఆదేశించారు. పిఎం కిసాన్ ఈ-కెవైసి ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయం, చిరు ధాన్యాల సాగును ప్రోత్సహించాలని సూచించారు. జిల్లాలో బిందు, తుంపర సేద్యం, ఉద్యాన పంటల సాగు.. నిర్దేశిత లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో ఉగాది నాటికి నిర్దేశించిన విధంగా గృహ నిర్మాణాలు ప్రారంభం అయ్యేలా వివిధ స్టేజిలో ఉన్నవాటిని పూర్తి చేసే దిశగా వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలో అన్ని మండలాల్లో సంబంధిత అధికారులు లేఔట్ ల సందర్శన గృహ నిర్మాణ పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగవంతం చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో గంగాధర గౌడ్, సిపిఓ వెంకట్రావు, డీఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, హౌసింగ్ పీడి కృష్ణయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు, సంబందిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## రెవెన్యూపరమైన సమస్యలు పరిష్కరించండి

### - సబ్ కలెక్టర్ అహ్మాద్ ఖాన్

ఓబులవారిపల్లె, జనవరి 19, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలంలో ఉన్న 22 పంచాయతీల్లో రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కారానికి మండల స్థాయి అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజంపేట సబ్ కలెక్టర్ పరహాన్ అహ్మాద్‌ఖాన్ అన్నారు. గురువారం స్థానిక ఓబులవారిపల్లె తహసీల్దారు కార్యాలయానికి విచ్చేసి అక్కడ రెవెన్యూ పరమైన సమస్యలు మరియు రెవెన్యూ సర్వీస్ వివరాలను, భూ రికార్డులను, హైవే ఫోర్‌లైన్ వివరాలను, మంగంపేట పునరావాస గ్రామాల తరలింపు విషయాలను అడిగితెలుసుకున్నారు. తహసీల్దార్ పీర్‌మున్నీ మొదట పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. అన్ని విధాలా గ్రామ రెవెన్యూ సర్వే సులను ఎక్కడా సమస్యలు లేకుండా ఆయా పంచాయతీ అధికారులు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు సీనియర్ అసిస్టెంట్ రామ్మోహన్, ఆర్‌ఐలు సదానంద, రామ్మోహన్, వీఆర్వోలు పాల్గొన్నారు.

## పర్యాటకులను ఆకర్షించేలా అన్నమయ్య థీమ్‌పార్కు అభివృద్ధి చేయాలి

### అభివృద్ధి పనులను పరిశీలించిన టిటిడి జెఇఒ వీరబ్రహ్మం

రాజంపేట అర్బన్, జనవరి 19 ప్రభాతవార్త

కడప - రేణిగుంట ప్రధాన రహదారిలో అన్నమయ్య థీమ్‌పార్కును భక్తులు, పర్యాటకులు చూస్తూనే ఆకర్షించేలా అభివృద్ధి చేయాలని టిటిడి జెఇఒ వి.వీరబ్రహ్మం పేర్కొన్నారు. గురువారం అన్నమయ్య థీమ్‌పార్కులో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. శ్రీవారి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. అభివృద్ధి పనుల్లో ఇంజనీర్‌లకు పలు సూచనలు చేశారు. అన్నమయ్య థీమ్‌పార్కు చుట్టూ పిచ్చిమొక్కలు, ఇతర చెట్లు ఎత్తుగా పెరగడంతో పార్కు సరిగా కనపడడంలేదని పేర్కొన్నారు. శ్రీవారి ఆలయంలో వేంకటేశ్వరస్వామిని ఎన్ని అడుగులు విగ్రహం పెడుతు న్నారని అడిగారు. ధ్వజ స్తంభం ఏర్పాటుపై ఇంజనీర్‌లను ప్రశ్నించగా ప్రస్తుతం ఆలయానికి ధ్వజస్తంభ ప్రతిపాదన లేదని జెఇఒకు వివరించారు. ఆలయానికి వచ్చే భక్తుల కోసం మంచినీటి సౌకర్యంతో పాటు క్యూలైన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ పనులతో పాటు ప్రస్తుతం మంజూరైన పనులు కాకుండా ఇంకా భక్తుల కోసం పనులు చేపట్టాల్సిన అవసరం ఉందేమో పరిశీలిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఇ సుమతి, డిఎఫ్ఒ శ్రీనివాసులు, డిఇ చంద్రశేఖర్, డిప్యూటి ఇఒ నటేష్‌బాబు పాల్గొన్నారు.



అన్నమయ్య థీమ్‌పార్కులో వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న టిటిడి జెఇఒ వి.వీరబ్రహ్మం

# కోట్ల రూపాయల ప్రభుత్వ స్థలాలు కబ్జా!

**దర్జాగా ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు**

**సర్వే నెంబర్ 988 లో నిర్మాణాలు**

**పట్టించుకోని రెవిన్యూ అధికారులు**

**ప్రభుత్వ స్థలాలు ఎటుపోయినా మాకు సంబంధం లేదు?**

**మేము కబ్జాలు చేస్తాం... అంటున్న కబ్జాదారులు**

**ఆపేవారు లేరు?**



సర్వే నెంబర్ 988 లో ఉన్న ప్రభుత్వ స్థలం.

బద్వేలు, జనవరి 19 ప్రభాతవార్త : గోపవరం మండలం మడకలవారిపల్లె పంచాయతీ పరిధిలో ప్రభుత్వ స్థలాలను దర్జాగా కబ్జాకు పాల్పడుతున్నా ప్రభుత్వ అధికారులు చూస్తూ ఉన్నారే తప్ప ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో కబ్జాదారులు దర్జాగా కబ్జాలు చేస్తూ వెళ్తున్నారు. కోట్ల రూపాయలు విలువ చేస్తే ప్రభుత్వ స్థలాల్లో కబ్జాల పర్వం కొనసాగుతున్నా అధికారులు మాకెందుకులే అన్నట్లు ఉన్నారు తప్ప ఒక్కరిపైన కూడా చర్యలు తీసుకున్న పాపాన పోలేదని పలువురు ఆరోపిస్తున్నారు. మడకలవారిపల్లె, పూసలవాడ పాఠశాల పరిధిలోని సర్వే నెంబర్ 988 లో 9 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని దర్జాగా కబ్జా చేస్తూ కబ్జాదారుల ఆధీనంలో పెట్టుకొని చుట్టూ బండలు నాటి నకిలీ పట్టాలు సృష్టించి దర్జాగా ఆక్రమణలకు పాల్పడుతుంటే అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. పేదవాడు తాను లక్షలు పెట్టి కొనుగోలు చేసిన స్థలంలో నిర్మాణాలు చేపడుతుంటే ఎవరు అనుమతి ఇచ్చారు? ఈ పట్టా ఎక్కడి నుండి తెచ్చావు? ఎవరు నీకు పట్టా ఇచ్చారని బెదిరించే అధికారులకు ఇంత దర్జాగా ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి దొంగ పట్టాలు సృష్టించి ఏలుతూ కోట్ల రూపాయలు విక్రయాలు జరుపుతున్న వారిపై చర్యలు ఎందుకు ఉండవని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన అధికారులే మాకు సంబంధం లేనట్లు వ్యవహరిస్తే క్రింది స్థాయి రెవిన్యూ సిబ్బంది ఏ స్థాయిలో వ్యవహరిస్తారో చెప్పనవసరం లేదు. మేము ప్రభుత్వ స్థలాల్లో కబ్జా చేస్తాం.. మమ్మల్ని ఎవరూ ఆపలేరు, మా జోలికి ఎవరూ రారు, మాకు రాజకీయ నాయకుల అండ ఉందని డప్పు కొట్టుకుంటూ తిరుగుతుంటే అధికారులకు కనపడలేదా అని ప్రజలు మండి పడుతున్నారు. ఏ స్థలాన్ని అయినా కబ్జా చేస్తాం అంటూ ప్రభుత్వ స్థలాలను దార్జగా కబ్జా చేస్తున్నా చర్యలు లేకపోవడంతో మడకలవారిపల్లె పొలంలో అనేక కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ స్థలాలన్నీ కబ్జాకు గురవుతున్నట్లు స్పష్టంగా ఆధారాలున్నాయి. ఒక దొంగ పట్టా కనపడితేనే చర్యలు తీసుకునే అధికారులకు ప్రభుత్వ స్థలాల్లో దొంగ పట్టాలు సృష్టించి కబ్జా చేస్తున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ స్థలాలను కాపాడుకోలేకపోతే భవిష్యత్తులో ప్రజా అవసరాల కొరకు ఒక్క సెంటు స్థలం కూడా కనపడని పరిస్థితి ఏర్పడుతుంది. గోపవరం మండలం మడకలవారిపల్లె పరిధిలో అనేక ప్రభుత్వ స్థలాలన్నీ కబ్జాకు గురయ్యాయి. పట్టణంలో మడకలవారిపల్లె సగ భాగం పైగా ఉండడం, స్థలాల రేట్లు కూడా లక్షలు పలుకుతుండడంతో కబ్జాదారులు ప్రభుత్వ స్థలాలపై కన్నేశారు. మొన్నటి వరకూ ఒక స్థలానికి, మరొక స్థలానికి రెండు, మూడు పట్టాలు ఉండేవి. కానీ ఇప్పుడు ప్రభుత్వ స్థలాలు ఎక్కడున్నాయని గమనించి వాటిపై నిఘా పెట్టి వాటిని ఏ విధంగా స్వాధీనం చేసుకోవాలని అధ్యయనం చేస్తూ కబ్జాదారులు చాకచక్యంగా వ్యవహరిస్తున్నారు. దీనికి అధికారుల నిర్లక్ష్యమే నిదర్శనం. సర్వే నెంబర్ 988 లో 9 సెంట్లు ప్రభుత్వ స్థలం పూర్తిగా కబ్జాకు గురైంది. దీనిపైన అధికారులు చర్యలు తీసుకోకపోతే ప్రజలే స్వాధీనం చేసుకునే పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## అవినీతి పాలనకు చరమగీతం పాడాలి

దువ్వూరు, జనవరి 19, ప్రభాతవార్త:

రాష్ట్రంలో వైకాపా ప్రభు త్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అవినీతి, అక్రమ పాలన కొనసాగిస్తోందని దీని కి చరమ గీతం పాడాలని మై దుకూరు తెదేపా ఇన్‌ఛార్జి పు ట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నీలాపురం గ్రామంలో రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కొనసాగిస్తున్న అవినీతి పాలన గురించి తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుంచి ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. గత 4 సంవత్స రాలుగా జగన్ పాలనలో ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి అభిప్రా యాలు సేకరించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నిలువునా ముంచారని రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలు కూడా ట్యాక్స్‌ల భయంతో ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయని దీనివల్ల యువతకు ఉద్యోగాలు లేక పక్క రాష్ట్రాల కు వలస వెళ్తున్నారని విమర్శించారు. అన్ని రంగాల్లో ఈ ప్రభుత్వం విఫలమైందని సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలన్నారు. రాబోయే రోజుల్లో తెదేపా అధికారంలోకి రావడం ఖాయమని వచ్చిన వెంటనే ప్రజల సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. పెరిగిన ధరలు ఆకాశం నుంచి దిగి వచ్చేలా చేస్తామ న్నారు.కార్యక్రమంలో మండల తెదేపా కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు సంజీవరెడ్డి, ఇతర మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

**మదనపల్లె, జనవరి 19 ప్రభాతవార్త :**



ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయ మంటూ ఎమ్మెల్యేనవాజ్‌బాషా తెలిపారు. పట్టణంలోని 30వ వార్డులో రెండవ రోజు గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నవ రత్నాల పేరుతో ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గడప గడప కార్య క్రమం వల్ల ప్రజాసమస్యలను నేరుగా అడిగి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. నవరత్నాల బుక్‌లెట్‌తో గడప గడప కు వెళ్ళి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. వార్డులో నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జింకా చలపతి, కౌన్సిలర్లు సరిత, ఆర్‌వి.శివారెడ్డి, మేస్త్రీ శ్రీనివాసులు, ఈశ్వర్‌నాయక్, శారదా రెడ్డి, ఎస్‌వి.రమణ, మార్కెట్‌యార్డు డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, నాయకులు బాలగంగాధర్‌రెడ్డి, జహీర్, సుధాకర్, సోముశేఖర్‌రెడ్డి, డాక్టర్ అనీల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయండి : ఎంపిడిఓ

**మదనపల్లె, జనవరి 19 ప్రభాతవార్త :**



జగనన్న కాలనీల్లో లబ్ధిదారులు ఇండ్లనిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపిడిఓ తాజ్‌మస్రూన్ తెలిపారు. గురువారం కురవంక, కోళబైలు, పొన్నూటి పాలెం గ్రామాల్లో హౌసింగ్ లబ్ధిదారులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది లోపు ప్రతి హౌసింగ్ లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేయాల న్నారు. నిర్మించిన ఇండ్లకు సకాలంలో బిల్లులు చెల్లించడం జరుగుతుందన్నారు. ఇండ్ల నిర్మాణాల్లో జాప్యం చేయకుండా సకాలంలో నిర్మించుకోవాలన్నారు. ఏఈ దీన దయాల్‌రాజు, సర్పంచ్ పసుపులేటి చలపతి మాట్లాడుతూ లబ్ధిదారులు సకాలంలో పూర్తి చేసి గృహప్రవేశాలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపిఓ సుబ్రమణ్యం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి సహకరిస్తాం : టిడిపి

**మదనపల్లె, జనవరి 19 ప్రభాతవార్త :**



గ్రామాల్లో ఆలయాల అభివృద్ధికోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు శ్రీరామనేని జయరామ్ నాయుడు తెలిపారు. గురువారం మండలంలోని కమ్మవారిపల్లె పంచాయితీ ఎర్రబయనపల్లె గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మునేశ్వరస్వామి దేవాలయంకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. 2024ఎన్నికల్లో టిడిపిని ఆదరించి నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయాలని ప్రజలను కోరారు. అనంతరం సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో గంగాధర్, చెన్నకేశవులు. రామచంద్రయ్య, శ్రీనివాసులు, సాంబ, మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పిఎల్ఆర్ ప్రయోజనాల కోసమే ప్రాజెక్టు నిర్మాణం

**మదనపల్లె, జనవరి 19 ప్రభాతవార్త :**



పిఎల్ఆర్‌ల సంస్థల ప్రయోజనాల కోసమే రోడ్లు, ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపడుతున్నారని టిడిపి రాజంపేట ఎంపి అభ్యర్థి గంటా నరహరి ఓ ప్రకటనలో తెలిపారు. కుప్పంలో బోగస్ ఓట్లతో చంద్రబాబు గెలుస్తున్నారని చెప్పిన ఎంపి మిథున్‌రెడ్డి, తిరుపతి, కుప్పం మున్సిపల్, సర్పంచ్ ఎన్నికల్లో బోగస్ ఓట్లతోనే గెలిచారా అని ప్రశ్నించారు. తంబళ్ళపల్లెలో బోగస్ ఓట్లతోనే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డికి అంత మెజార్టీ వచ్చిందా అన్నారు. గతంలో పుంగనూరు టిడిపి అభ్యర్థుల నామినేషన్లు లాక్కొని ధ్వంసం చేసిన పెద్దిరెడ్డి కుటుంబ బోగస్ ఓట్ల గురించి మాట్లాడడమా అన్నారు. హంద్రీ-నీవా నీటిని కుప్పంకు చేర్చుతామన్న చెప్పిన పెద్దిరెడ్డి కుటుంబం స్వార్థ ప్రయోజనాల కోసమే గండికోట నుంచి పైపు లైన్లు వర్క్ జరుగుతున్నాయన్నారు. ముదివేడు, పుంగనూరు రిజర్వాయర్ల పనులు కూడా వారి స్వార్థం కోసమే చేపడుతున్నారన్నారు. ఇంతవరకు రిజర్వాయర్ల భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించడంలో జాప్యం చేస్తున్నారన్నారు.

## పాము కాటుతో వ్యక్తి పరిస్థితి విషమం

**మదనపల్లెక్రైం, జనవరి 19 ప్రభాతవార్త:**

పాము కాటువేయడంతో ఓ వ్యక్తి పరిస్థితి విషమించిన సంఘటన గురువారం మదనపల్లె మండలంలో జరిగింది. మండలంలోని వలసపల్లె పంచాయితీ మొలకలదిన్నెకు చెందిన ఎరుకుల రామయ్య, మొలకలు దిన్నెక్రాస్‌లోని ఇంటిలో పాము ఉందని చెప్పడంతో వెళ్ళి పట్టేందుకు ప్రయత్నించాడు. పాము అతన్ని కాటు వేయగా అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే బాధితున్ని మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉంది.

## వరకట్న వేధింపులపై కేసు నమోదు

**మదనపల్లెక్రైం, జనవరి 19 ప్రభాతవార్త:**

అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేస్తున్న నలుగురిపై మదనపల్లె రెండవ పట్టణపోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్‌ఐ చంద్రమోహన్ కథనం మేరకు కురబలకోటకు చెందిన సితార ఏడాదిన్నర క్రితం మదనపల్లెకు చెందిన షేక్‌బాబు రియాన్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. వివాహమైన నెలకే అదనపు కట్నం కోసం భర్త రియాన్, అతని కుటుంబసభ్యులు వేధింపులకు గురిచేస్తున్నట్లు ఫిర్యాదు చేయడంతో కేసు పోలీసులు నమోదు చేసినట్లు తెలిపారు.

## విషం తాగి యువకుడు ఆత్మహత్యాయత్నం

**మదనపల్లెక్రైం, జనవరి 19 ప్రభాతవార్త:**

కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్యా యత్నా నికి పాల్పడి స్థానిక జిల్లా ఆసుపత్రిలో చేరాడు. పోలీసుల కథనం మేరకు నిమ్మనపల్లె మండలం నాగులయ్యగారిపల్లెకు చెందిన గిరిధర్(23) మద్యం సేవించి ఇంటికి వచ్చాడని తల్లిదండ్రులు మందలించగా పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబీకులు బాధితున్ని జిల్లా ఆసుపత్రికి తరలించగా అత్యవసర విభాగం వైద్యులు చికిత్సలు అందిస్తున్నారు.

## మద్యం సేవివి వాహనాలు నడపడం నేరం

**మదనపల్లెక్రైం, జనవరి 19 ప్రభాతవార్త:**



మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మదనపల్లె డిఎస్‌పి కేశప్ప హెచ్చరించారు. గురువారం రవాణా శాఖ కార్యాలయంలో డ్రైవర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ రోడ్ల భద్రతా వారోత్సవాలను రవాణాశాఖ, పోలీస్ అధికారులు సంయుక్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ఆటోలలో స్కూల్ విద్యార్థులు ప్రయాణించడం చాలా ప్రమాదకరమని పాఠశాల యాజమాన్యాలు తగు చర్యలు తీసుకోవాలని రవాణాశాఖ అధికారులు సూచించారు. మదనపల్లె రవాణాశాఖ అధికారి దినేష్ చంద్ర మాట్లాడుతూ డ్రైవర్లు డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయడం ఘోరమైన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. చాలావరకు రోడ్డు ప్రమాదాలు మావన తప్పిదం వల్ల జరుగుతూన్నయని డ్రైవింగ్ సమయంలో తమ కుటుంబాలను గుర్తుంచు కోవాలని బాధ్యతాయుతంగా క్రమశిక్షణతో డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమా దాలు చాలావరకు నివారించవచ్చునన్నారు. కార్యక్రమంలో ఉప రమావాణ శాఖ అధికారులు శివలింగయ్య, అజయ్‌కుమార్, మదనపల్లె తాలూకా సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సత్యానారాయణ,ఎస్‌ఐలు చంద్రమోహన్, ఫాతిమా, రవాణాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కట్టిన ఇల్లు ఆర్డీవో పరిశీలన

**పీలేరు, జనవరి 19 ప్రభాతవార్తః**



బోడుమల్లువారిపల్లె పంచాయతీలో 9మంది ఇళ్లు నిర్మించుకుని డీకేటీ అయినందు వల్ల వాటిని ప్రభుత్వం ధర నిర్ణయిస్తే మార్కెట్ ధర ప్రకారం చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని దరఖాస్తు చేసుకోగా వాటిని పరిశీలించి ధర నిర్ణయిం చేందుకు రాయచోటి ఆర్డీవో రంగస్వామి పరిశీలించినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 225 జీవో ప్రకారం ప్రభుత్వ భూములలో ఎవరైనా ఇళ్లు నిర్మించుకుంటే వాటిని రెగులరైజేషన్ చేసుకునేందుకు దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి మార్కెట్ ధర నిర్ణయించి వారికి రిజిస్ట్రేషన్ చేయించేందుకు కల్పిస్తామని ఆర్డీవో రంగస్వామి తెలిపారు. ఆర్డీవో వెంట తహశీల్దారు రవి, వీఆర్వో యోగా, రెవెన్యూ అధికారులు పాల్గొన్నట్లు తెలిపారు.

## ప్రజా కవి యోగివేమన జయంతి

**పీలేరు, జనవరి 19 ప్రభాతవార్తః**



వేమన తెలుగు ప్రజల్లో సదా నాట్యమాడుతుండే ప్రజాకవి. స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో గురువారం యోగివేమన జయంతి సందర్భంగా సీఆర్‌పీ, తెలుగుబాషా సమితి అధ్యక్షులు జలకనూరి మురళీధర్‌రాజు, ఉపా ధ్యాయులు వేమన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ యోగి వేమన తెగులు ప్రజలకు పద్య నీతి వేదాం తాన్ని తెలిపిన ప్రజాకవియని, వేమన గొప్ప యోగిని ఇతని నీతి పద్యాలు సమాజ శ్రేయస్కరమని అన్నారు. వేమన నీతి పద్యాలను బ్రౌన్ వెలికి తీశాడని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, జగన్‌మోహన్, కష్ణమూర్తి, మునిరత్నం, సీఆర్‌పీలు, మాధవి, అశోక్, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## యోగి వేమన జయంతి ఉత్సవాలు

**కేవి.పల్లె, జనవరి 19 ప్రభాతవార్తః**



మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలలో యోగివేమన జయంతిని పురస్కరించు కుని వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజాకవి వేమన మూఢ నమ్మకాలను ఎత్తిచూపి సామాజిక అంశాలపై పామరులకు కూడా అర్థమయ్యే విధంగా అచ్చమైన తెలుగు పద్యాలతో అలరించాడని వేమన గురించి ఏపీ మోడల్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ రెడ్డిబాషా అన్నారు. విద్యార్థులు వివిధ పద్యాయాలను రాయుక్తంగా ఆలపించి అలరించారు. విద్యార్థులకి పద్యపఠనం, రచనపై పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌రెడ్డి ప్రదీప్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కనుమ పండుగ

**వాల్మీకిపురం, జనవరి 19 ప్రభాతవార్తః**



సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని వాల్మీకిపురం పట్టణ ప్రాంతాలతో పాటు పరిసర గ్రామాలలో కనుమ పండుగను గురువారం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం నుంచి రైతులు తమ పశువులను రంగులు, పుష్పాలు, బెలూన్లతో అలంకరించారు. ఆయా ప్రాంతాల్లో చిన్నారులు, మహిళలు సంక్రాంతి చలువ కార్యక్రమాన్ని శాస్త్రవేత్తకంగా నిర్వహించారు. మంగళవాయిద్యాలు, యువత నత్యాలు చేస్తూ పశువులను ఊరేగిం చారు. ఊరి చివరన వేసిన చెట్ల కుప్పల వద్దకు పశులను తీసుకెళ్లి కుప్ప చుట్టూ ప్రదక్షణలు చేయించారు. అనంతరం కుప్పకు నిప్పుపెట్టారు. కుప్ప వద్ద విశేష పూజలు చేసి పొంగళ్లు పెట్టి ప్రసాదాలు పంచిపెట్టారు. పట్టణంలోని తోటవీధి, పింగాని ఫ్యాక్టరీ, చాకలివానికుంట, నాయక వీధి చిట్లాకుప్పలకు నిప్పు పెట్టి కనుమ పండుగను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, సీనియర్ వైకాపా నాయకులు ఆనందరెడ్డి అలంక రించిన పశులను ఊరేగించి ప్రత్యేకతను చాటుకున్నారు.

## వృద్ధురాలికి అంత్యక్రియలు

**ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 19, ప్రభాతవార్త**



స్థానిక ప్రొద్దుటూరులోని బైపాస్‌లో గల లలిత త్రిపుర సుందరి దేవి దేవాలయంను నిర్మించి అక్కడే నివసిస్తున్న రటాల రాములమ్మ (75) అనే మహిళ జీవనం సాగించేది. కొద్దిరోజులుగా ఆరోగ్యం బాగా లేకపోవడంతో గురువారం మరణించగా ఆమే బందువులు మేఐహెల్ప్యు ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్‌రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ప్రొద్దుటూరులోని హిందూస్మశాన వాటికలో సంప్రదాయ ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ మోరేలక్ష్మణ్‌రావు, శివ సాయినాథ్, శుభాన్, సుబ్బయ్య, తిరుపాల్, సాల్మన్, రఫీ, మహమ్మద్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు పీవీసి విద్యార్థులు ఎంపిక


**వాల్మీకిపురం, జనవరి 19 ప్రభాతవార్తః**



జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ క్రీడలకు స్థానిక ప్రభుత్వ పీవీసీ జూనియర్ కళాశాల విద్యార్థులు మమత, గాయత్రిలు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరి, ఫిజికల్ డైరెక్టర్ మురళీధర్ రెడ్డిలు తెలిపారు. ఈనెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు విశాఖపట్నం జిల్లా అనకాపల్లెలో జరి గిన స్టేట్ బాస్కెట్‌బాల్ పోటీలకు స్థానిక పీవీసీ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు మమత, గాయత్రిలు పాల్గొని విశేష ప్రతిభ చూపి జాతీయ స్థాయి బాస్కెట్‌ఆల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 12వ తేదీ నుంచి 14వ తేదీ వరకు నెల్లూరులో జరిగిన రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీల్లో మమత, గాయత్రిలు పాల్గొని నెట్ బాల్ పోటీల్లో మమత, గాయత్రీలు విశేష ప్రతిభ చూపి నేషనల్స్‌కు ఎంపికైయ్యారని తెలిపారు. ఈసందర్భంగా గురువారం స్థానిక కళాశాల ఆవరణలో అభినందన సభ ఏర్పాటు చేసి అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు. తోటి విద్యార్థులు సైతం మమత, గాయత్రీలను ఆదర్శంగా తీసుకుని విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్రాంతి క్రికెట్ కప్పు విజేత చింతపర్తి జట్టు

**వాల్మీకిపురం, జనవరి 19 ప్రభాతవార్తః**



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని చింతపర్తిలో అనసూయమ్మ, రెడ్డెప్ప దంపతుల జ్ఞాపకార్థం గత వారం రోజులుగా జరుగుతున్న 2023 కోటపల్లె మెమోరియల్‌క్రికెట్ కప్పు పోటీలు గురువారం తో ముగిసాయి. ఈటోర్నమెంటులో మొత్తం 11 జట్లు పాల్గొనగా గురువారం జరిగిన ఫైనల్‌లో చింతపర్తి క్రికెట్ జట్టు, డ్రీమ్-11 క్రికెట్ జట్లు పాల్గొన్నాయి. ఇరు జట్లు మధ్య హోరాహోరీ జరిగిన పోరులో విజేతగా చింతపర్తి క్రికెట్ జట్టు నిలిచింది. రన్నర స్ గా డ్రీమ్-11 క్రికెట్ జట్టు నిలిచింది. చింతపర్తిలో ఏర్పాటుచేసిన క్రికెట్ పోటీల ముగింపు సమావేశంలో స్థానిక సీఐ సురేష్ ముఖ్య అతిథిగా హాజరై గెలుపొందిన విజేత జట్టుకు క్రికెట్ పాటు ప్రథమ బహుమతిగా రూ.10,116లు, రన్నర్స్ జట్టుకు రూ.7116లు నగదుతో పాటు ప్రశంసాపత్రం అందించారు. టోర్నమెంటు మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్‌గా ఎంపికైన దిలీప్‌కు రూ.2500లు నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో యోగానందరెడ్డి, మురళి, క్రికెట్, క్రీడాకారులు, చింతపర్తి గ్రామ ప్రజలు, యువత పాల్గొన్నారు.

## అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ జాతి ఆణిముత్యాలు

**కడప కార్పొరేషన్, జనవరి 19, ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడలో ప్రతిష్టించడం గర్వంగా ఉందని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు, తెలుగు రాష్ట్రాల ఛైర్మన్ పేరుపోగు వెంకటేశ్వర రావు మాదిగ అన్నారు. మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్‌రామ్ విగ్రహాన్ని కూడా ఏప్రిల్ 5న ప్రతిష్టించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ అంబేద్కర్, డా.బాబు జగజ్జీవన్ రామ్‌లు దళిత జాతులకు రెండు కళ్ల వంటి వారని, జాతి ఆణిముత్యాలని అభివర్ణించారు. గురువారం స్టేట్ గెస్ట్ హౌస్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడలో ప్రతిష్టించడం గర్వకారణమన్నారు. మాదిగ సంఘం నాయకులు, రాజకీయ పార్టీల మాదిగ ప్రజా ప్రతినిధులు, మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు, ఉద్యమకారులు ఈ సభకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జి.మునయ్య, తప్పెట హరిబాబు, సుబ్బయ్య, మిద్దె వెంకట రమణ, చెంచుబాళ్ల నాగార్జున, నారిపోగు నారాయణ, భాస్కర్ పాల్గొన్నారు.

## మేయర్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వస్తారు

**కడప కార్పొరేషన్, జనవరి 19, ప్రభాతవార్త:**



కడప మేయర్ కొత్తమద్ది సురేష్ బాబు ఆరోగ్యం మెరుగుపడిందని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజల్లోకి త్వరలోనే వస్తారని కడప మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పల్లెకొండు సంపత్‌కుమార్, వైకాపా మహిళా నాయకురాలు చైతల్య, నాయకులు పవర్ అల్తాఫ్, మున్నాలు అన్నారు. కడప మేయర్ సురేష్‌బాబును పరామర్శించారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ సురేష్‌బాబు కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలకు పరి ష్కారం చూపుతూ కార్యకర్తలకు అండగా ఉంటున్నారని కొనియాడారు.

## అభివృద్ధి బాటలో కడప నగరం

**కడప కార్పొరేషన్, జనవరి 19, ప్రభాతవార్త:**



కడప నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగం, సీనియర్ నేత, రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్‌లు అన్నారు. గురువారం కడప నగరంలోని రవీంద్రనగర్ లోని వంతెన వద్ద ఉన్న మొదటి వీధి నందు15వ ఆర్థిక సంఘం నిధులతో రూ.11లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు భూమి పూజ పనులకు డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, డిప్యూటీ మేయర్ ముంతాజ్‌బేగం, రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్‌లు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ మియా, వైకాపా కడప నగర అధ్యక్షులు నారపరెడ్డి సుబ్బారెడ్డి, జమాల్ వలీ, కమాల్‌బాషా, డైరెక్టర్ బీహెచ్ ఇలియాస్, గోపాలకృష్ణ, ఎన్ఆర్ఐ నేతలు ఉస్మాన్‌బాషా, బాబు, అబుతురబ్, గయాజుద్దీన్, తోట కృష్ణ, వైకాపా నేతలు అర్జున్, మునిశేఖర్‌రెడ్డి, బా.మురాద్‌బాషా పాల్గొన్నారు.

## భూ వివాద ఘర్షణలో కేసు నమోదు

**ఓబులవారిపల్లె, జనవరి 19, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన ఓబులవారిపల్లె గ్రామంలో గొడవల కారణంగా ఇరు కుటుంబాల మధ్య ఘర్షణ చోటు చేసుకోగా చిన్నఓరంపాడు సర్వేనెంబర్ 458లో కొమ్మూరు తాండవ కృష్ణారెడ్డి కృష్ణారెడ్డి ఇరు కుటుంబాల మధ్య గత 15 సంవత్సరాలుగా భూ వివాదం కేసుకు సంబంధించి మాదే హక్కు అని ఒకరు, మాకు హక్కు ఉందని కోర్టులో కేసులు వేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ఇటీవల తాండవ కృష్ణారెడ్డికి సంబంధించిన భూమికి కోర్టు ద్వారా డిగ్రీ రావడంతో భూ హక్కు దారునిగా గుర్తించడంతో కృష్ణారెడ్డి మాకూ హక్కు ఉందని రీ పిటీషన్ కోర్టులో వేయగా ఇరువురు కుటుంబాల మధ్య భూ వివాదం సాగుతుండడంతో బుధవారం ఇంటి సరిహద్దు విషయంలో కొందరు స్వాముల ద్వారా అక్షింతలు చల్లడం తదితర శ్రేష్టలు జరుగుతున్నాయని పోలీసులకు ఇక్కడ గొడవ జరుగుతుందని సమాచారం అందించినా సకాలంలో పోలీసులు రాకపోవడంతో తాండవ కృష్ణారెడ్డి కుటుంబ సభ్యుల మధ్య కృష్ణారెడ్డి కుటుంబ సభ్యుల మధ్య మాటా మాటా పెరిగి ఘర్షణలకు తావిచ్చాయని ఇరువురి ఘర్షణలో కృష్ణారెడ్డి తాండవ కృష్ణారెడ్డిపై దాడి చేసినట్లు ఓబులవారిపల్లె పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు. ఏది ఏమైనా గొడవలు జరుగుతాయని ఫిర్యాది తెలిపిన వెంటనే పోలీసులు స్పందించి ఉంటే గొడవలు జరిగేవి కావని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## హజ్‌హౌస్ విషయమై రౌండ్ టేబుల్ సమావేశం

**కడప వైద్య విభాగం, జనవరి 19, ప్రభాతవార్త:**



కడప, షాహీ దర్బార్‌లోని బ్యాంక్వెట్ హాల్లో గురువారం ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ అధ్యక్షతన కడప హజ్‌హౌస్ గురించి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా హయాంలో ఎంతో పవిత్రంగా భావించి రూ.28 కోట్లతో కట్టిన హజ్ హౌస్ నేడు వైసీపీ ప్రభుత్వం పాలనలో సంఘ విద్రోహ చర్యలకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చి ముస్లింల మనోభావాలను దెబ్బతీస్తోందని తీవ్రంగా విమర్శించారు. 2019లో ప్రభఉత్వం మారిన తరువాత కరోనాలో హజ్ భవనాన్ని కోవిడ్ బడాధితుల కోసం వాడు కున్నారు. హజ్‌హౌస్‌ను ప్రైవేటు వారికి ఇవ్వడాన్ని నేతలందరూ ముక్తకంఠంతో వెనక్కి తీసుకోవాలని లేదంటే అన్ని ప్రతి పక్షాల నేతలతో ప్రజా సంఘాల నేతలతో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని వైసీపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమావేశంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## యోగి వేయన జయంతి వేడుకలు

**ప్రొద్దుటూరు జనవరి 19, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు పట్టణం రామేశ్వరం బాల బాలికల గ్రంథాలయంలో గురువారం ప్రజాకవి యోగి వేమన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన చిత్రపటానికి చైతన్య సాంఘిక సేవా సంఘం అధ్యక్షులు కరుమూరు వెంకటరమణయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అగ్రవర్ణ ఆదిక్యతను కుల కట్టుబాట్లను అడుగడుగు నా ఎదిరించి పోరాడిన వేమన కులం ఆయన దృష్టిలో మనిషి అనే మతమే గొప్పది. మంచికన్నామతం మరొకటి లేదన్నారు. వేమన. అనాది నుండి మాదిగ, మాలబోయి చాకలి నాయీబ్రాహ్మన యానాది. ఎరుకల సుగాలి, చెంచు మొదలైన కులాలు తెగలు సాంఘికంగా ఆర్థికంగా ఓడించ బడ్డాయి. పీడించ బడుతునే వున్నాయన్నారు. నేటి కాలం వాడు కాక పోయినా అన్ని కులాలకు అధ్యాపకుడు వేమన. ఆయన చూపిన మార్గం బావితరాలకు స్వర్గం అని కొని యాడారు. కార్యక్రమంలో ప్రభాకరరెడ్డి, నరసింహాచార్యులు గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాంసాహెబ్ రవిబాబు శ్రీనివాసులరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**రామాపురం జనవరి19 ప్రభాతవార్త**



కర్నూలు చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం కసిరెడ్డిగారిపల్లి పంచాయతీ కొత్త రోడ్డు నారాయణపురానికి చెందిన చాట్ల రమణయ్య (49) బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో ఢీకొని తీవ్రంగా గాయపడ్డారు. 108లో చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు రామాపురం ఎస్‌ఐ కొండారెడ్డి తెలిపారు. మృతునికి ఇద్దరు కుమార్తులు ఉన్నట్లు తెలిపారు. మృతుని శవ పరీక్ష అనంతరం బంధువులకు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## గృహ సారథులను వినియోగించుకోవాలి

### - మున్సిపల్ వైస్‌ఛైర్మన్ మారుజోళ్ల శ్రీనివాసులురెడ్డి

**కమలాపురం, జనవరి 19, ప్రభాతవార్త:**



వైసీపీ అధిష్టానం ఆదేశాల మేరకు ఒక వాలంటరీ పరిధిలో ఇద్దరు గృహ సారథులను నియమించినట్లు కమలాపురం మున్సిపల్ వైస్‌ఛైర్మన్ మారుజోళ్ల శ్రీనివాసులురెడ్డి తెలిపారు. వాలంటీర్లు చేయలేని పనులు కూడా గృహ సారథులు ప్రజా నీకానికి పని చేస్తారు. గృహ సారథులను అన్ని విధాలుగా వినియోగించుకోవాలని కమలాపురం మున్సిపల్ వైస్ ఛైర్మన్ శ్రీనివాసులురెడ్డి పిలుపు నిచ్చారు. కమలాపురం పట్టణంలోని నాల్గవ సచివాలయం ప్రజాసేవలో ముందుందని అందుకు ఆయా వాలంటీర్లందరూ చేసిన కృషి అమోఘమన్నారు. సమావేశంలో సచివాలయ సెక్రటరీ విజయానంద్ పనితీరు మెచ్చుకోదగిందని అందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సాంకేతిక అనివార్య కార్యక్రమాలతో అందని వారికి కూడా పూర్తి స్థాయిలో అందించేందుకు వాలంటీర్లు, గృహ సారథులు అందించేందుకు కృషి చేస్తారన్నారు.

## 30బస్తాలు రేషన్ బియ్యం స్వాధీనం ...వ్యక్తి అరెస్ట్

**కడప క్రైం, జనవరి 19, ప్రభాతవార్త:**

కడప నగరంలోని టుటౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో గురువారం సాయంత్రం సాయిపేటలో ఆటోలో ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తి ఆకుల జిలానీ బాషాను సీఐ సయ్యద్ హాసం, తమ సిబ్బందితో కలిసి అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 1200 కిలోల బరువున్న 30 బస్తాల ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని ఆటో పాటు స్వాధీనం చేసుకున్నారు.

## మామిడి చెట్లకు నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తులు

**రామాపురం.జనవరి19 ప్రభాతవార్త**



మండలంలోని హసనాపురం పంచాయతీ చీకటివాండ్లపల్లికి చెందిన చీకటి చంద్రమోహన్ అనే వ్యక్తికి హసనాపురం గ్రామం సర్వే నంబర్ 947/1లో 1.52 సెంట్లలో 150 మామిడి చెట్లను పెంచుకుంటున్నాడు. వాటి వయస్సు 8 సంవత్సరాలు. గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం రాత్రి కంచెకు నిప్పంటించారు. కంచె కాలుతూ చెట్లు 50కి పైగా పూర్తిగా ధ్వంసమయినట్లు బాధితుడు వాపోయాడు. వాటి విలువ సుమారు 2లక్షలు పైగా ఉంటుందన్నారు. తమ భూమి అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉండటంతో గొర్ల కాపర్లు నిప్పంటించి ఉండ వచ్చునని బాధితుడు వాపోతున్నాడు. 8 సంవత్స రాల వయస్సు చెట్లు దాదాపు కాపు కొచ్చే సమయానికి చెట్లు పూర్తిగా కాలిపోవ డంతో బాధితుడు లబోదిబోమంటున్నాడు. సంబందిత అధికారులు చర్యలు తీసుకుని తమకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందించాలని కోరారు.

## కళాశాలలో లెక్చర్ వర్క్ షాప్ ప్రారంభం

**కడప, జనవరి 19 ప్రభాతవార్త :**



ప్రభుత్వ పురుషుల కళాశాల స్వయం ప్రతిపత్తి నందు బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల సైన్స్ అకాడమీ లెక్చర్ వర్క్షాప్ ఆన్ రీసెంట్ ట్రెండ్స్ ఇన్ జెనెటిక్స్ ప్రారంభమైంది. ఈ లెక్చర్ వర్క్ షాప్ ను ప్రారంభిస్తూ కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇలాంటి వర్క్ షాప్ లు కాలేజీలో నిర్వహించటం వలన విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుకోవటానికి వీలవుతుందని సైన్సు పరిశోధనలలోని నూతన అంశాలను తెలుసుకొని భవిష్యత్తులో మంచి పరిశోధకులుగా ఎదగాలని సూచించారు. ఈ వర్క్ షాప్ కన్వీనర్ ప్రొఫెసర్ ఎన్ బి రామచంద్ర మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులలో సైన్సు పట్ల అవగాహన పెంపొందించడానికి సైన్స్ అకాడమీ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని వాటిని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రిసోర్స్ పర్సన్‌గా టి.శివానందప్ప విద్యార్థులకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. డాక్టర్ ఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ మన కెరియర్ ఎదుగుదల కోసం ఉపయోగించాలని తెలియజేశారు. ప్రొఫెసర్ ఎన్.ఉపేంద్ర మాట్లాడుతూ లెక్చర్ వర్క్షాప్లు విద్యార్థులలో సైన్సు పట్ల అవగాహన పెంపొందించుకోవడానికి ఉపయోగపడతాయని తెలియజేశారు. లెక్చర్ వర్క్‌షాప్ కోఆర్డినేటర్, బయోటెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ పి.కల్పనా మాట్లాడుతూ వర్క్ షాప్ యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు ఏ విధంగా ఉపయోగపడుతుంది అన్న అంశాలను తెలియజేశారు. వైవి యూనివర్సిటీ అధ్యాపకులు డాక్టర్ ఎన్ వెంకట్రామిరెడ్డి గారు డాక్టర్ అను ప్రసన్న పరిశోధక విద్యార్థులు మరియు కళాశాల అధ్యాపకులు డాక్టర్ పి రవి శేఖర్ డాక్టర్ వై సావిత్రి డాక్టర్ సి నరసింహారావు డాక్టర్ రాజేశ్వరి భయపు రెడ్డి, కృష్ణారెడ్డి, సురేష్ రాజశేఖర్ రెడ్డి వీర నాగేంద్ర కుమార్ ఎస్.కే.ఆర్ కళాశాల అధ్యాపకులు శచిదేవి,వరలక్ష్మి, వివిధ కళాశాల అధ్యాపకులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అన్నదానం

**పోరుమామిళ్ళ రూరల్, జనవరి 19 ప్రభాతవార్త :**




రాజంపేట పార్లమెంటరీ యూత్ జనరల్ సెక్రెటరీ సానుబోయిన లక్ష్మి ప్రసాద్ యాదవ్ బాస్ రిమా బర్త్ డే సందర్భంగా గురువారం పోరు మామిళ్ల మండలం రామయ్య పల్లి ఎస్టీ కాలనీ లో ఉన్న నిరు పేద కుటుంబాలకు శ్రీ జ్ఞాన సరస్వతిదేవి చారిటబుల్ ట్రస్ట్ జాతీయ అధ్యక్షులు యనమల శ్రీనివాస్ యాదవ్ అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలకు నిరాశయులకు, ఆకలి తీర్చేందుకు తమ సంస్థ అన్నదాన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన సానుబోయిన లక్ష్మి ప్రసాద్ యాదవ్, అమ్మ హెల్పింగ్ హాండ్స్ కువైట్ అధ్యక్షులు ప్రభాకర్ యాదవ్ కు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు గురు దర్శన్, గౌస్, నరసింహ పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీ ఒకరు మృతి

### - మరొకరికి తీవ్ర గాయాలు

**కాశినాయన, జనవరి 19 ప్రభాతవార్త :**



మృతిచెందిన తల్లపురెడ్డి బాలిరెడ్డి.

మండలంలోని కోడిగుడ్లపాడు, నల్లేరు కొట్టాల గ్రామాలకు చెందిన వ్యక్తులు ఒకరు పోరుమామిళ్ళ పట్టణంలో కోత మిషన్‌లో పని ముగించుకొని తిరిగి స్వగ్రామానికి పోవు సమయంలో చెన్నవరం మరియు బసనపల్లె మధ్యలో రెండు బైకులో ఢీకొనడంతో కోడిగుడ్లపాడు గ్రామానికి చెందిన తల్లపురెడ్డి బాలిరెడ్డి (48) అక్కడికక్కడే మృతిచెందాడు. బాలిరెడ్డికి ఒక కుమారుడు, ఒక కుమార్తె కలరు. మరొక బైకుపై వెళుతున్న కొట్టాల గ్రామ వాసి అయిన ఓబయ్య (వాలంటీరు) అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం పోరుమామిళ్ళ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ మెరుగైన చికిత్స నిమిత్తం కడపకు తరలించారు. ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ సంఘటన జరిగినట్లు అక్కడ ఉన్న వారు తెలిపారు. ఎస్ఐ ప్రవీణ్ కుమార్ సంఘటనా స్థలం వద్దకు చేరుకొని పరిశీలించి, కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపడుతామని తెలిపారు. ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో తల్లపురెడ్డి బాలిరెడ్డి మృత్యువాతపడటంతో కుటుంబ సభ్యులు, శోక సంద్రంలో మునిగిపోయారు.

కెనరా బ్యాంక్ Canara Bank

ఉద్యోగ ప్రకటన

**ఆఫీసు అసిస్టెంట్ నియామకం కొరకు ప్రకటన**

కెనరా బ్యాంక్ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్, కడప వారు 22 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థుల నుండి ఆఫీస్ అసిస్టెంట్ పోస్ట్ కోసం కంప్యూటర్ మరియు అకౌంటింగ్ యొక్క ప్రాథమిక పరిజ్ఞానం ఉన్న గ్రాడ్యుయేట్‌ల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తుంది. ఆసక్తి గల అభ్యర్థులు రెజ్యూమ్ మరియు విద్యార్హత పత్రాలు (జిరాక్స్) క్రింద తెలిపిన చిరునామాకు **28.01.2023 వ తేది లోపు** పంపగలరు. **28.01.2023వ తేది** తరువాత వచ్చిన ధరఖాస్తులు అంగీకరించబడవు.

ధరఖాస్తులు పంపవలసిన చిరునామా: డైరెక్టర్, కెనరా బ్యాంక్ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ (సి.బి.ఆర్.సెటి), గర్ల్స్ ఐ.టి.ఐ. కాలేజీ ప్రక్కన, తిరుపతి రోడ్డు, కడప, వైఎస్ఆర్ జిల్లా - 516 002.

## యువత ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

**– ఎంవిఐ శేఖర్ రావు**

**బద్వేలు, జనవరి 19 ప్రభాతవార్త :3**



యువత ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ శేఖర్ రావు అన్నారు. 34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా గురువారం స్వచ్ఛత పక్వాడ 2023 కార్యక్రమంలో భాగంగా మేధా డిఫెన్స్ అకాడమీ కేంద్రంలో భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎవిఐ శేఖర్‌రావు మాట్లాడుతూ సామాజిక బాధ్యతను విద్యార్థులలో అభివృద్ధి చేసినపుడే సురక్షితమైన సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. 20 సంవత్సరాల లోపు వయసు కలిగిన యువత సమాజంలో ఎక్కువగా ప్రమాదాల బారిన పడుతున్నారని, వారిలో సరైన అవగాహన లేకపోవడంతో ఈ సంఘటనలు జరుగుతున్నాయి కాబట్టి ఇప్పటికైనా నిబంధనలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవని వారన్నారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు రోడ్డు భద్రతా వారోత్సవాల ద్వారా ద్విచక్ర వాహనాలు, కారు డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. దీని ద్వారా కొన్ని ప్రమాదాలనైనా అరికట్టే అవకాశం ఉంటుందనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు సబ్ ఇన్‌స్పెక్టర్ మద్దిలేటి, మేధా విద్యాసంస్థల ఛైర్మెన్ చెన్నంశెట్టి నరసింహులు, విద్యాసంస్థల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

**దువ్వూరు, జనవరి 19, ప్రభాతవార్త:**



మండల పరిధిలో గృహ నిర్మాణ లక్ష్యాన్ని నిర్ధిష్ట ప్రణాళికతో పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి అడా వైస్ ఛైర్మన్ ఓబులేసు నందన్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు సంతృప్తి స్థాయిలో అందేలా చూడాలన్నారు. మండలంలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు ప్రధానంగా జగనన్న హౌసింగ్ పనులను మరింత వేగం చేయాలన్నారు. మండలంలో జగగన్న లేఅవుట్లకు సంబంధించి 1225 ఇళ్లు మంజూరు కాగా 465 మాత్రమే నిర్మాణంలో ఉన్నాయని వీటిని మరింత వేగం చేయాలన్నారు. అలాగే ప్రత్యేకంగా వివిధ గ్రామాల్లో 959 ఇళ్లు మంజూరు చేశారని అవి కూడా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ముఖ్యంగా మండల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది జగనన్న కాలనీల నిర్మాణాలు పూర్తి చేయాలని అక్కడ మౌలిక వసతులు కల్పించాలన్నారు. అలాగే గ్రామ సచివాలయాలు, హెల్త్ క్లినిక్‌లు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలు కూడా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, ఇన్‌ఛార్జి తహసీల్దారు షఫీ, ట్రాన్స్‌కో ఏఈ వీరారెడ్డి, ఏఈలు సుబ్రమణ్యం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సౌమ్యనాథస్వామి ఆలయానికి విచ్చేసిన టిటిడి జెఇఒ

**నందలూరు, జనవరి 19**

**ప్రభాతవార్త**



నందలూరు మండలంలోని శ్రీసౌమ్యనాథస్వామి ఆలయాన్ని టిటిడి విలీనం చేసుకొన్న తర్వాత మొట్టమొదటిసారిగా తిరుమల తిరుపతి దేవస్థానం జెఇఒ వీరబ్రహ్మం పర్యవేక్షణకు రావడం జరిగింది. విధులు నిర్వహిస్తున్న పూజారులతో, అధికారులతో సమావేశమై ఆలయం యొక్క విధి విధానాల గురించి దేవాదాయశాఖకు సంబంధించిన పలు విషయాలను అడిగి తెలుసుకొన్నారు. ఆయన రాక సందర్భంగా మండల ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి ఆలయానికి వచ్చి జెఇఒ వీరబ్రహ్మయ్యకు ఆలయం యొక్క పలు సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జెఇఒ మాట్లాడుతూ సౌమ్యనాథస్వామి దేవాలయం టిటిడిలో విలీనం అయిన తర్వాత అభివృద్ధికి నోచుకోలేదని టిటిడి వారు దేవాలయాలకు ఎటువంటి ఉపయోగకరమైన కార్యక్రమాలు చేయడంలేదని వస్తున్నటువంటి ఆరోపణల్లో ఆయన కొట్టిపారేస్తూ టిటిడి ఒక్క పెద్ద వ్యవస్థ అని, దేవుని కార్యక్రమాల్లో ఎటువంటి కాలయాపన ఇంతవరకు జరగలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**కొండాపురం, జనవరి 19, ప్రభాతవార్త :**



కొండాపురం మండలంలోని ఓబన్నపేట గ్రామ సచివాలయంలో గురువారం డాక్టర్ వి. సుజాత ఆధ్వర్యంలో ఫ్యామిలి ఫిజిషియన్ కాన్సెప్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దీర్ఘకాలిక, స్వల్పకాలిక వ్యాధి గ్రస్థులకు పరీక్షలు చేసి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేష్, సిబ్బంది కళావతి, ధనలక్ష్మి, బాలనరసింహులు, కిరణ్‌కుమార్, సంజమ్మ, సీహెచ్‌వో లత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**పులివెందుల రూరల్, జనవరి 19, ప్రభాతవార్త**



ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని పులివెందుల డీఎస్పీ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈనెల 24వ తేదీ వరకు రోడ్డు భద్రతా వారోత్సవాలకు సంబంధించి కరపత్రాలను డీఎస్పీ శ్రీనివాసులు, మోటారు వాహనాల ఇన్‌స్పెక్టరు ప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. యూనివర్శిటీలు, కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు వాహనాల డ్రైవర్లకు రహదారుల్లో తరచుగా సంభవించే ప్రమాదాల నివారణపై సాంకేతిక పరిజ్ఞానంతో అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## రెవెన్యూలో అవినీతికి పాల్పడితే క్షమించే ప్రసక్తే లేదు

**సబ్‌కలెక్టర్ అహ్మద్‌ఖాన్**

**రైల్వేకోడూరు రూరల్, జనవరి 19 ప్రభాతవార్త**




రాజంపేట డివిజన్ పరిధిలో రెవెన్యూ అవినీతిపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే క్షమించే ప్రసక్తే లేదని రాజంపేట సబ్‌కలెక్టర్ అహ్మద్‌ఖాన్ అన్నారు. గురువారం రైల్వేకోడూరు పట్టణంలోని తహశిల్దారు కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలురకాల పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ పనులపై ఆయన ప్రత్యేకంగా తహశిల్దారు రామ్మోహన్‌తో చర్చించారు. ముఖ్యంగా మండలంలో ఎవరైనా రెవెన్యూ చట్ట పరిధిలో ప్రభుత్వ భూములపై కన్ను వేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ప్రభుత్వ భూములపై ఎవరైనా ఆక్రమణ చేసినా చర్యలు కఠినంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా విఆర్‌ఒలు ఎవరైనా చిల్లర పనులకు ఆన్‌లైన్ వ్యవహారాలను అవినీతికి పాల్పడితే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని సబ్‌కలెక్టర్ విఆర్‌ఒలను హెచ్చరించారు. పూర్తిస్థాయిలో ఎవరైనా భూములు ఆన్‌లైన్‌లో ఉన్న అవకతవకలకు అన్యాయంగా బలైనవారు ఉంటే నేరుగా తమను సంప్రదించవచ్చునని సబ్‌కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహశిల్దారు రామ్మోహన్, డిటి అమరేశ్వరి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వమతాల సమానత్వానికి ప్రభుత్వం చర్యలు

**పులివెందుల, జనవరి 19, ప్రభాతవార్త :**



సర్వమతాల సమానత్వానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. పులివెందులలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించబోయే అభయాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి చేతుల మీదుగా గురువారం భూమిపూజ చేశారు. అలాగే 26వ వార్డులో రూ.7లక్షలతో నిర్మించిన పీర్లచావిడికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణే ధ్యేయంగా ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుని నిధులు వెచ్చిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, వైఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ వీరారెడ్డి, కౌన్సిలరు లక్ష్మిప్రసన్న, పద్మనాభరెడ్డి, రవి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## చెరువులకు గండికొట్టడం దుర్మార్గమైన చర్య

**వేంపల్లె, జనవరి 19, ప్రభాతవార్త :**



వేంపల్లె మండలంలోని అలవలపాడు, నాగూరు గ్రామాల్లో పెద్ద చెరువులకు గండికొట్టి నీటిని బయటకు పంపించడం చాలా దుర్మార్గమైన చర్య అని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. గురువారం వేంపల్లెలో మండల కన్వీనరు రామమునిరెడ్డి మాట్లాడుతూ అలవలపాడులో చెరువులకు గండికొట్టడమే కాకుండా చెరువు నుండి నాలుగుమోటర్లు పెట్టి ఉండే నీటిని మొత్తం వంకపాలు చేస్తున్నారన్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతోంటే అధికారులకు నిద్ర ఎలా వస్తోందని, వెంటనే మోటర్లు బిగించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ విషయమై ఎమ్మెల్సీ బీటెక్ రవి హైకోర్టులో కేసు వేశారని చెప్పారు. అలాగే వేంపల్లెలోని దంతల కొండమూల లక్కమ్మగుట్టను మరో రిషికొండలా కాకుండా కాపాడాలని వారు తహసీల్దారును కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఆర్‌వి రమేష్, వీరభద్ర, రవి కుమార్, ఎస్టీసెల్ అధ్యక్షుడు మల్లికార్జున, పాపిరెడ్డి, మహమ్మద్ షరీఫ్, దక్కా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సురక్షిత ప్రాంతాల్లో వాహనాలు పార్కింగ్ చేసుకోవాలి

**– అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**వేంపల్లె, జనవరి 19, ప్రభాతవార్త**



ప్రజలు సురక్షితమైన ప్రాంతాల్లో వాహనాలు పార్కింగ్ చేసుకోవాలని పులివెందుల డీఎస్పీ శ్రీనివాసులు అన్నారు. గురువారం వేంపల్లెలో పోలీసు సిబ్బందితో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా వేంపల్లె పట్టణంలో వాహనాలు దగ్ధం అవుతున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఈ విషయమై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటికే పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు ఆయన వివరించారు. మానసిక స్థితి సరిగా లేని వారే ఈ వరుస ఘటనలకు పాల్పడి ఉంటారని అనుమానిస్తున్నట్లు ఆయన చెప్పారు. పెట్రోలింగ్‌కు అదనంగా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశామని, త్వరలోనే నిందితులను పట్టుకుని శిక్షిస్తామన్నారు. పట్టణంలో సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు రఘురామ్, తిరుపాల్‌నాయక్‌లు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం

**రామాపురం, జనవరి19 ప్రభాతవార్త**



నాణ్యమైన విత్తనాలు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమయిందని రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ ఆర్.రమేష కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాచపల్లి పంచాయతీలోని మంగళపల్లి, చిన్న కొండవాండ్లపల్లి, సిద్రవాండ్లపల్లి, కొలిమికాడపల్లి, రాజుపల్లి, వడ్డెపల్లి, కొవ్వూరు వాండ్లపల్లి, కొమ్మురువాండ్లపల్లి గ్రామాలలో గురువారం మన రాష్ట్రంకు ఇదేమి కర్మ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో ఆయనకు మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రచార సమయంలో రైతు భరోసా కేంద్రాలలో అధికార పార్టీ వాళ్లకే విత్తనాలు ఇవ్వడం జరుగుతోందని, మిగతా రైతులు బ్లాక్‌లో 3వేల నుంచి 3500 రూపాయల వరకు కొనుగోలు చేయవలసి వచ్చిందని ఇంటింటి ప్రచారంలో రైతులు ప్రజలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర ంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాలు పడి నియోజకవర్గంలో పంటలు చాలా వరకు దెబ్బతిన్నాయని ఏ ఒక్క రైతుకు పంట నష్ట పరిహారం ఇవ్వలేదని, ప్రభుత్వం ప్రకటనలు తప్ప చేసింది ఏమిలేదని వాపోయారు. తాగునీటి సమస్య అన్ని గ్రామాలో ఉందని ప్రజలు ఇంటింటికి వెళ్లినప్పుడు ఆయన దృష్టికి తెచ్చారని రక్షిత మంచినీటి పథకాలు చెడిపోయిన వాటిని మరమ్మత్తులు చేయలేదని ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చిందన్నారు. ఈ కార్య క్రమంలో తెలుగు దేశం నాయకులు మదన్‌మోహన్, యువరాజ్, గంగిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, చాన్ బాష, నాగభూషణ్‌రెడ్డి, కాసింపీరా, రామ్మోహన్, రవీందర్‌రెడ్డి, నాగేంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించండి

**డిఎస్‌పి శివభాస్కర్‌రెడ్డి**

**రైల్వేకోడూరు రూరల్, జనవరి 19 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు పట్టణంలో సాయంత్రం రాజంపేట డిఎస్‌పి శివభాస్కర్‌రెడ్డి పలు కేసుల పట్ల ఆయన తమ సిబ్బందితో చర్చించారు. జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా కోడిపందేలు, పేకాటతోపాటు ఎర్రచందనం తదితర వాటిపై జాగ్రత్తగా వ్యవహరించాలని, ఈజీ మనీ కోసం ఎవరైనా పాల్పడితే పోలీసు చర్యలు కఠినంగా ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయానికి మాజీ ఎమ్మెల్యే 50వేల రూపాయల విరాళం

**గాలివీడు.జనవరి19 ప్రభాతవార్త**



బ్రాహ్మణవీధి శ్రీవారి ఆలయానికి మాజీ ఎమెమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి 50 వేల నగదు విరాళంగా కమిటి సభ్యులకు అందజేశారు. గురువారం ఆయన నివాసంలో ఆలయ కమిటి సభ్యులు కలిసి అభివృద్ధి పనులను వివరించారు. అనంతరం పురాతన ఆలయన పున: నిర్మాణ పనులపై సంతృప్తిని వ్యక్త పరుస్తూ కమిటి సభ్యులను అభినందించారు. భవిష్యత్తులో మరింత సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసులు రాజు, కమిటి సభ్యులు వీరారెడ్డి, హరికృష్ణ, రిషికేష్, మణికుమార్, దిలీప్, నాగేంద్రాచారి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంజి పురం క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు నగదు, ట్రోఫీ

**రాజంపేట అర్బన్, జనవరి 19**

**ప్రభాతవార్త**



సంక్రాంతి పండుగ సందర్భంగా ఎంజి పురంలో నిర్వహించిన క్రికెట్ లీగ్ పోటీల్లో లోకల్ టీమ్ విన్నర్‌గా నిలిచింది. ఎంజిపురం టీమ్‌కు మొదటి బహుమతిగా 30 వేల నగదు, ట్రోఫీని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నేత కె.శరత్‌కుమార్‌రాజు అందజేశారు. 2వ బహుమతి సిద్ధులపల్లె టీమ్‌కు 20 వేలు, 3వ బహుమతి శంకరాపురం జట్టుకు 10 వేల నగదు, ట్రోఫీని ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో కె.విశ్వనాథ్‌రాజు, రాజమోహన్‌రెడ్డి, రుద్ర, ఎంపిటిసి మధు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కెసి తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు నిబంధనలు పాటించాలి

**హెల్మెట్, సీట్ బెల్టు ధరించని వారిపై కేసులు నమోదు**

**వాహనాల తనిఖీలో సీఐ వెంకటేశ్వర్లు**

**బద్వేలు అర్బన్, జనవరి 19**

**ప్రభాతవార్త :**



వాహనదారులు ప్రతి ఒక్కరూ నిబంధనలు తప్పనిసరిగా పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా గురువారం బద్వేలు పట్టణంలోని పలు ప్రధాన రహదారులలో అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టి హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారికి మరియు సీటు బెల్టు ధరించని వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చి జరిమానా విధించారు. అనంతరం సీఐ వెంకటశ్వర్లు మాట్లాడుతూ వాహనదారులు వాహనాలు నడిపేటపుడు వేగాన్ని తగ్గించి నెమ్మదిగా పోవాలని, అతి వేగం ప్రమాదకరం అని, సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఓవర్ టేక్ చేసేటపుడు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. వాహనం నడిపే సమయంలో డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తదితర పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ఏకాగ్రతతో వాహనం నడుపుతూ సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కొప్పర్తి పారిశ్రామిక ప్రాంతానికి గాలేరు నీటిని తరలించాలి

**– సీపీఎం సీనియర్ నాయకులు బి.నారాయణ**

**బద్వేలు అర్బన్, జనవరి 19**

**ప్రభాతవార్త :**



కడప పారిశ్రామిక ప్రాంతానికి అవసరమైన నీటిని బి.మఠం రిజర్వాయర్ నుండి తరలిస్తున్నట్లు ప్రభుత్వం చేసిన ప్రకటనను సీపీఎం వ్యతిరేకిస్తున్నట్లు సీపీఎం సీనియర్ నాయకులు బి.నారాయణ తెలిపారు. గురువారం బద్వేలులోని స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొప్పర్తికి 10 కిలోమీటర్ల దూరంలో పోతున్న గాలేరు నగరి కాలువ ద్వారా నీటిని అందించాలని లేదా చింతకొమ్మదిన్నె పై భాగాన నిర్మిస్తున్న గుర్రం గుంపు రిజర్వాయర్ నుండి గానీ, బుగ్గ వంక రిజర్వాయర్ నుండి గానీ, గాలేరు నగరి ప్రాజెక్టు నుండి అయినా పారిశ్రామిక అవసరాలకు మరియు కడప నగర త్రాగునీటి అవసరాలకు నీరు అందించాలని కోరారు. గతంలో బ్రహ్మసాగర్ నుండి ఆర్టీపీపీకి నీటిని తరలించడం కాంట్రాక్టర్ల కోసం జరిగిందని గుర్తు చేశారు. బ్రహ్మసాగర్ రిజర్వాయర్ క్రింద బద్వేలు నియోజకవర్గంలోని 7 మండలాల్లో 1.55 లక్షల ఎకరాలకు సాగునీరు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు శివకుమార్, అన్వేష్, సీపీఎం పార్టీ నాయకులు చాన్ బాష, వెంకటేశ్, చిన్ని, వీరయ్య, గుర్రయ్య, పోలయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## గృహ సారధులు నియమించు విధానంపై అవగాహన

**బద్వేలు అర్బన్, జనవరి 19**

**ప్రభాతవార్త :**



వాలంటీర్లతో మాట్లాడుతున్న 35వ వార్డు ఇన్‌ఛార్జ్ బిజ్జం రమణ.

మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు కోట వీధిలో వార్డు కౌన్సిలర్ బిజ్జం రాజేశ్వరి, ఇన్‌ఛార్జ్ బిజ్జం రమణ, 23వ వార్డులో కౌన్సిలర్ కరిముల్లా, 19వ వార్డులో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గోపాలస్వామి, సచివాలయ కన్వీనర్ యలగాల సంటెయ్య యాదవ్, బిజివేముల రమణారెడ్డి ల ఆధ్వర్యంలో అలాగే 17వ వార్డు శ్రీకృష్ణ దేవరాయ నగర్‌లో కౌన్సిలర్ దుద్దుకూరు సత్యనారాయణ, 16వ వార్డు ఇన్‌ఛార్జ్ నిమ్మకాయల గురివిరెడ్డి, 14వ వార్డు ఇన్‌ఛార్జ్ సరిటాల మౌలాలి, పలు వార్డుల సచివాలయంలో గృహ సారధులు నియమించు విధానం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం

**– పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి మునిరెడ్డి**

**బద్వేలు అర్బన్, జనవరి 19 ప్రభాతవార్త :**




మాట్లాడుతున్న పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి మునిరెడ్డి.

అఖిల భారత్ పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ)లో ఈ నెల 20, 21 తేదీలలో పాట్నాలో జరిగే జాతీయ స్థాయి కౌన్సిల్ సమావేశాలకు ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ ప్రతినిధి బృందం పాట్నా చేరుకోవడం జరిగిందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తపు మునిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని స్థానిక సంస్థల సమస్యలపైన జనవరి నెల 20, 21 తేదీలలో జరిగే ఆల్ ఇండియా పంచాయతీ పరిషత్ సమావేశాలలో పలు అంశాలపై చర్చించి సలహాలు తీసుకోవడం, నిధులు, విధులు హక్కుల కొరకు కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి గ్రామ పంచాయతీలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వహించడం జరిగిందని వారు తెలియజేశారు. భారత దేశ మాజీ ప్రధానులు స్వర్గీయ ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, మురార్జీ దేశాయ్, లాల్ బహుదూర్ శాస్త్రి, లాల్ సింగ్, త్యాగి, భారత రత్న లోక్ నాయక్, జయ్ ప్రకాష్ నారాయణ, అఖిల భారత పంచాయతీ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు ఫాదర్ ఆఫ్ పంచాయతీరాజ్ బల్వంత రాయ్, మొహతా మాజీ ముఖ్యమంత్రి గుజరాత్ పంచాయతీరాజ్ సంస్థకు మూల స్తంభాలుగా ఉంటూ అంతటి మహానుభావులు ఏర్పాటు చేసిన ఈ పంచాయతీరాజ్ సంస్థ కార్యక్రమాలలో మేము ఆంధ్రప్రదేశ్ తరుపున పాల్గొనడం తమ అదృష్టంగా భావిస్తామని, భావితరాల స్థానిక సంస్థల బలోపేతం కొరకు నిరంతరం సమావే శాలలో పాల్గొంటామని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని మునిరెడ్డి తెలిపారు.

## గడప గడపకు మన ప్రభుత్వం

**అట్లూరు, జనవరి 19 ప్రభాతవార్త**



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో 106వ రోజు గురువారం మండలంలోని తంబళ్ళగొంది పంచాయతీలోని యర్రబల్లి, ఎస్సీ కాలని, బీబిసాహెబ్ పేట, తంబళ్ళగొంది గ్రామాలలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఎమ్మెల్యే డా॥ సుధ గడప గడపకూ తిరుగుతూ సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం సచివాలయంలో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ప్రజలు అట్లూరు పశు వైద్యాధికారి పనితీరు సరిగా లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడంతో వైద్యాధికారి పనితీరు మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు శ్రీవాణి, ఎంపీడీవో సుజాతమ్మ, సిబ్బంది, వైసీపీ మండల నాయకులు అందూరు రామకృష్ణారెడ్డి, రొండా మాధవ రెడ్డి, పోతిరెడ్డి రెడ్డెయ్య, పొన్నవోలు బ్రహ్మానందరెడ్డి, భాస్కర్ రెడ్డి, పెంచల్ రెడ్డి, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మార్పీ ధరలకే ఎరువులు విక్రయించాలి

**బద్వేలు రూరల్, జనవరి 19 ప్రభాతవార్త :**

మండల పరిధిలో రైతులకు అందించే ఎరువులను, విత్తనాలను, పురుగు మందులను విక్రయిస్తున్న డీలర్లకు మండల వ్యవసాయాధికారి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి, ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజూ స్టాక్ బోర్డు ప్రదర్శించాలని, విక్రయించే ఎరువులు, పురుగు మందులు, విత్తనాలకు బిల్లులు తప్పకుండా అందించాలని, ఎరువుల కొరత లేకుండా స్టాక్ నిల్వ ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్యతో పాటు ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

## తెలుగు సాహిత్య వెలుగు రేఖ వేమన

**-యోగివేమన నీకు వందనం-డీఈవో రాఘువ రెడ్డి**




**రాయచోటి, జనవరి19 ప్రభాతవార్త**

జివిత సత్యాలను మానవతా విలువలను పామరుడు నుంచి మహా పండితుల వరకు అందరికి అర్థమయ్యేలా సరళంగా స్పష్టంగా పద్యాలు రచించిన వేమన తెలుగు సాహిత్యానికి వెలుగు రేఖ అని అన్నమయ్య జిల్లా డిఈవో రాఘవరెడ్డి అన్నారు. గురువారం ఉదయం తన కార్యాలయంలో యోగివేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదట చిత్రపటానికి పూలమాల వేసి ఆయన గొప్పతనాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భాని ౖ పురష్కరించుకుని ఆయన మాట్లాడుతూ యోగివేమన జయంతిని రాష్ట్ర వేడుకగా ప్రతి సంవత్సరం జనవరి 19న అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం వలన ఆ మహా కవికి సముచిత గౌరవం లభించిందన్నారు. బాషలో భావనలో ప్రజలకు సాహిత్యాన్ని చేరువ చేసిన ఘనత వేమనదేనన్నారు. దుష్ట సాంప్ర దాయాలను మూడాచారాలను విగ్రహారాధనలను మత మౌండవ్యాలను స్త్రీలకు జరుగుతున్న అన్యాయాలతో పాటు సమాజానికి హాని కలిగించే అన్నింటిని ఆటవెలదులనే ఈటెలతో సూటిగా ఘాటుగా విమర్శించి ప్రజలును ఉత్తేజితులను చేశారన్నారు. ప్రజా కవి వేమన పేరుతో దేశంలో ఏర్పాటయిన ఏకైన విశ్వవిధ్యా లయం యోగివేమన విశ్వవిద్యాలయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ కొండూరు శ్రీనివాసరాజు, సంబేపల్లి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్‌రావు, నరసింహులు, ఎంఈవో రమాదేవి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డైరీని ఆవిష్కరించిన కలెక్టర్ గిరీషా పిఎస్

**రాయచోటి, జనవరి19**

**ప్రభాతవార్త**



అన్నమయ్య జిల్లాలో గ్రామీణ నీటి పారుదల శాఖ ద్వారా కేటాయించిన లక్ష్యాలను బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం రాయచోటి కలెక్టరేట్‌లోని తమ చాంబర్‌లో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ నిటి సరఫరా ఇంజనీరింగ్ అసోషియేషన్ వారి 2023 నూతన సంవత్సర డైరీని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ పివి ప్రసన్నకుమార్ జిలా ్ల సంఘం సభ్యులు సురేష్‌రెడ్డి, హరినాథరెడ్డి, రాజేష్‌నాయక్, డిహరి, మిధున్ చక్రవర్తి, రాయచోటి డిఈఈ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు కానిస్టేబుళ్ల పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**- జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్**







**కడప క్రైం, జనవరి 19, ప్రభాతవార్త:**

ఏపీ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు 22న ఆదివారం నిర్వహించనున్న పోలీసు కానిస్టేబుల్ పరీక్షలకు భద్రతా పరమైన అంశాలు మరియు ఏర్పాట్లపై కడప నగరంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో పోలీసు అధికారులు, రీజనల్ కోఆర్డినేటర్ల, సెంటర్స్ చీఫ్ సూపరింటెండెంట్లతో గురువారం జిల్లా ఎస్పీ అన్బురాజన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పరీక్షలు నిర్వహించు కేంద్రాల వద్ద చేయాల్సిన వివిధ ఏర్పాట్లను తీసుకోవాల్సిన నిబంధనలను అధికారులకు తెలిపారు. సమీక్ష అనంతరం కానిస్టేబుల్ నియామక పరీక్ష పత్రాలు భద్రపరిచే కడప నగరంలోని పాత కలెక్టరేట్‌లో ఉన్న ట్రెజరీ స్ట్రాంగ్ రూం సీసీ టీవీ కెమెరాల ఏర్పాటు, పనితీరును పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ రిక్రూట్‌మెంట్ ఏపీఎస్‌ఎల్ పీఆర్బీ పరీక్షలకు కడప మరియు ప్రొద్దుటూరులో ఆయా కేంద్రాల వద్ద పరీక్షను పారదర్శకంగా నిర్వహించడానికి పటిష్ట భద్రత మరియు అన్ని ఏర్పాట్లను నిబంధనల ప్రకారం పూర్తి చేస్తున్నామన్నారు. ఎలాంటి ఆటంకాలు, అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి భద్రత కల్పించామన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులందరూ నియమ నిబంధనలు పాటిస్తూ సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకొని క్రమశిక్షణ పాటిస్తూ పరీక్షలను శ్రద్ధగా రాసి ఉత్తీర్ణత సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) తుషార్‌డూడి, ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్ఎస్ఎస్‌వీ కృష్ణారావు, ఏఆర్‌డీఎస్పీ రమణయ్య, కడప డీఎస్పీ బివెంకట శివారెడ్డి, రీజియన్ కోఆర్డినేటర్లు, సీఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పిఎస్ డిస్ట్రిబ్యూటర్స్ ప్రారంభించిన డిప్యూటీ సిఎం.

**కడప, జనవరి 19 ప్రభాతవార్త**



ప్రముఖ ఆడిటర్ పఠాన్ షరీఫ్ ఖాన్ కుమారుడు షాహిద్ ఖాన్ ఏర్పాటుచేసిన పిఎస్ డిస్ట్రి బ్యూటర్స్‌ను డిప్యూటీ సీఎం అంజాద్ బాషా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గురు వారం నెహ్రూ పార్క్ ఎదురుగా ప్రముఖ జిందాల్ కంపెనీకి చెందిన పివిసి పైప్స్ అండ్ ఫిట్టింగ్స్ డిస్ట్రిబ్యూటరీ షోరూమ్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాం క్షించారు. సీనియర్ ఆడిటర్ లయన్ పఠాన్ ఖాసింఖాన్ మాట్లా డుతూ వ్యాపార అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని కోరారు. ఆడిట ర్స్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు షరీఫ్‌ఖాన్ మాట్లాడుతూ పైప్స్ అండ్ ఫిట్టింగ్స్ డిస్ట్రి బ్యూటర్స్‌తో పాటు గృహ అవసరాలకు విక్రయిస్తామని పేర్కొన్నారు. జిందాల్ కంపెనీ రీజనల్ మేనేజర్ కన్నపీరన్ మాట్లాడుతూ జిందాల్ కంపెనీకి చెందిన డిస్ట్రిబ్యూటర్స్ కడప జిల్లాలో తమకు షరీఫ్ ఖాన్ కుటుంబం దొరకడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పటాన్ అక్బర్ ఖాన్, ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్, మన్సూర్ అలీ ఖాన్, డిస్ట్రి బ్యూటర్ షాహిద్ ఖాన్, ఆడిటర్ తౌహీద్ ఖాన్, వాహీద్ ఖాన్, జీఎస్టీ రాష్ట్ర డిప్యూటీ కమిషనర్ విజయలక్ష్మి, అనంతపురం డిస్ట్రిబ్యూటర్ రామ శేఖర్ రెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## దార్శనికుడు ప్రజా కవి సంఘ సంస్కర్త యోగి వేమన

**- వేమన జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన ఎస్పీ అన్బురాజన్**

**కడప క్రైం, జనవరి 19,**

**ప్రభాతవార్త:**



తెలుగు సాహితీ, సామాజిక చరిత్రలో తనదైన ముద్ర వేసిన మహనీయుడు యోగి వేమన అని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ కొనియాడారు. గురువారం యోగి వేమన జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ వేమన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 350 సంవత్సరాల క్రితమే సమాజంలోని మూఢాచారాలను నిర్మూలనకు వేమన కృషి చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) తుషార్‌డూడి, ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్ఎస్ఎస్‌వీ కృష్ణారావు, ఏఆర్‌డీఎస్పీ రమణయ్య, ఆర్ఐలు వీరేష్, సోమశేఖర్ నాయక్, ఆర్ఎస్సైలు, డీపీవో, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.